విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 15, అక్టోబరు 2024 | 8 పేజీలు

కడప ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర ప్రజలకు సేవ చేయ డమే తమ లక్ష్యమని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి అన్నారు. సోమవారం బికేఎం వీధికి చెందిన వంకదారి రాము తన మిత్ర బృందం తో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడేవా రని ప్రస్తుతం తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రశాం తంగా ఉన్నారని చెప్పారు తమకు రాజకీయ కుటుంబ నేపథ్యం ఉందని దాంతో కడప ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయడమే ధ్యేయ మన్నారు. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు ఎక్కువగా జరిగా యని వాటిపై దృష్టి సారించి వారందరికీ న్యాయం చేస్తా మని చెప్పారు టిడిపిలో చేరిన వంకదారి రాము మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు విజన్ 2040 తో పాటు తమ ఎమ్మెల్యే కడప రెడ్డె మ్మ ఆర్ మాధవి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపి లో చేరినట్లు తెలిపారు. చేరిన వారిలో కుంచం రామ్మూర్తి, రమేష్, సాయి కృష్ణ,మేడా నరసింహ, కత్తి బద్రి ఉన్నారు.

అనుమతులు లేని వ్యాపార సంస్థలు !

పట్టించుకోని అధికారులు- మున్సిపల్ ఆదాయానికి గండి
విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టి సారించేనా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామ పంచాయతీలను పురపాలికలుగా మార్చిన నేపథ్యంలో మున్సిపల్ చట్టాలు, నియమ నిబంధనలను సదరు యంత్రాంగం తూచ తప్పక అమలు చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో పురపాలిక రాబడికి గండిపడి ఆదాయ వనరులు దెబ్బతినే అవకాశాలు అధికం. ఎర్రగుంట్ల నగర పంచాయతీ విషయంలో ఇప్పుడు అదే జరుగుతోంది. 2012లో ఎర్రగుంట్ల పంచాయతీని నగర పంచాయతీగా మార్పు చేశారు. కార్యాలయ సిబ్బందితో పాటు ఇతరత్రా వ్యవహారాల్లో మార్పులు చోటుచేసుకొని ఖర్చులు అధికమయ్యాయి. ప్రజల నుండి ఇంటి పన్ను, నీటిపన్ను వసూళ్లపైనే అధికంగా సదరు యంత్రాంగం దృష్టి సారిస్తున్నట్లు చెప్పవచ్చు. ఇతర మార్గాలలో ఆదాయ వనరులను పెంచుకునే దిశగా మున్సిపల్ చట్టాల అమలుకు ఇక్కడి అధికారులు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న దాఖలాలు లేవన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా వ్యాపార సంస్థల ద్వారా నిబంధనల మేరకు ట్రేడ్ లైసెన్స్‌ఫీజులను వసూలు చేయాల్సి ఉంది. అయితే ఆ దిశగా చర్యలు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా ఎన్నో బడా వ్యాపార సంస్థలు అధిక లాభాలు ఆర్జిస్తూ తమ కార్యకలాపాలను నిర్విఘ్నంగా కొనసాగించుకోవడం పరిపాటిగా మారింది. పురపాలిక పరిధిలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు లేవన్న సాకుతో చాలా వరకు అభివృద్ధి పనులు సాధ్యం కావడం లేదు. ఇప్పటికీ పట్టణంలోని అనేక ప్రాంతాల్లో అపరిష్కృతంగా పడి ఉన్న అనేక సమస్యలు అలాగే నిలిచిపోయాయి. ప్రణాళికా సంఘం నిధుల ద్వారా మాత్రమే అరకొర అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయి. స్థానికంగా పన్నుల రూపంలో రాబడిని పెంచుకునే మార్గాలను అన్వేషించకపోవ డం, తెలిసినప్పటికీ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. ప్రధాన రహదారులపైనే రూ.లక్షల్లో నడిచే వ్యాపార సంస్థలు కంటికి కనిపిస్తున్నప్పటికీ ట్రేడ్ లైసెన్సులు, ఫీజుల వసూళ్లపై శ్రద్ధ లేదని స్పష్టమవుతోంది. అనేక రకాల వ్యాపారాలు ఇక్కడ కొనసాగుతున్నాయి. చిరు వ్యాపారులపై తమ ప్రతాపం చూపించే పురపాలిక యంత్రాంగం, సిబ్బంది బడా వ్యాపారులపై ఎందుకు ప్రేమను చూపుతున్నారో అర్థం కావడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. వాణిజ్య, వ్యాపారపరంగా పురపాలిక చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి అంశంపై దృష్టి సారించినప్పుడే మున్సిపల్ ఖజానాకు రాబడి పెరిగే అవకాశం ఉంటుంది. ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు వంద వరకు వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాయని చెప్పవచ్చు. ఇలాంటిసంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ దృష్టి సారించే అంశం కూడా లేకపోలేదు. ఇక్కడి పురపాలికలో ప్రజారోగ్యశాఖ ఉన్నట్లా ? లేనట్లా ? అన్న చర్చకు ముగింపు పలుకుతూ ఆ శాఖలో కదలిక వస్తుందో లేదో వేచిచూద్దాం.

పల్లె పండుగతో...
అభివృద్ధి సాధ్యం
మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ వారోత్సవాల ద్వారా గ్రామ సీమల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం నుంచి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి నేడు పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల్లో -2లో

అధికారులు సమన్వయంతో పనిచేసి
మండలాభివృద్ధికి కృషి చేయాలి
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా -2లో

శ్రీనివాసులు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి

హత్య జరిగి ఆరు నెలలు అవుతున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదు ?: వైఎస్ఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి గాలిచంద్ర.

విశాలాంధ్ర-కడప రూరల్ : వైఎస్ఆర్ కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యాదవాపురం కు చెందిన ఆదిమూలం శ్రీనివాసులు ను భూ కబ్జాదారులు అత్యంత దారుణంగా చంపి ఆరు నెలలు అవుతున్న ప్రధాన నిందితులుగా ఉన్న చిన్న పుల్లారెడ్డి నాగ పుల్లారెడ్డిలను వెంటనే అరెస్టు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జిల్లా కార్యదర్శి గాలిచంద్ర కోరారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ అండదండలతో ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు భూమిని నాగ పుల్లారెడ్డి కబ్జా చేయాలని చిన్న సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను చంపుతా మని బెదిరింపులకు పాల్పడుతూ చివరికి ఆదిమూలం శ్రీనివాసులును ఏప్రిల్ రెండవ తేదీన పొలంలో అత్యంత కిరాతకంగా చంపేశారన్నారు. హత్య జరిగి ఆరు నెలలు అవుతున్న ప్రధాన నిందితులను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు ప్రధాన నిందితులు ఇద్దరు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరులు అని మీరు గత ప్రభుత్వ అండదండలతో పోలీసులను రెవెన్యూ అధికారులను తన చెప్పు చేతుల్లో పెట్టుకొని భూ వివాదాన్ని పరిష్కారం చేయకుండా భూ కబ్జా చేయాలనే ప్రయత్నం చేశారన్నారు. ఈ హత్య కేసు ప్రత్యేక విచారణ బృందం సిట్ వేసిన ఇంకా ప్రధాన నిందితులను అరెస్టు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మంత్రులకు పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించుకున్న ఇంకా అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. హత్య కేసులో నిందితులు నాగ పుల్లారెడ్డి చిన్న పుల్లారెడ్డి లను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ విధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె సి బాదుల్లా , వి గంగా సురేష్ లు పాల్గొన్నారు.

పల్లె పండగలో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలో ఉన్న గ్రామాలలో పల్లె పండగ కార్యక్ర మంలో భాగంగా ప్రతి పంచాయతీల అభివృద్ధిలో భాగంగా మల్లెపల్లె పంచాయతీ అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మం డల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పర్యవేక్షణలో భూమి పూజ కార్యక్రమం మల్లెపల్లె సర్పంచ్, చిలమల లక్ష్మి దేవి ఉపాధి హామీ పథకం ద్వారా పల్లె పండగ కార్యక్రమంతో మల్లెపల్లి పంచాయతీ శ్రీరాంనగర్ సిసి రోడ్డుకు ఐదు లక్షల రూపాయలు, మల్లెపల్లె ఎంపీపీ పాఠశాలకు కాంపౌండ్ వాల్, లక్షల3,38 వేల రూపాయలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగ భూమి పూజ కార్యక్రమం చేపట్టి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో హరికృష్ణ, ఈసీ జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ, నాయ కులు సుధాకర్ యాదవ్, నాగ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

..మండలాభివృద్ధికి కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... లక్కిరెడ్డిపల్లి మండలం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనకబడి ఉందని ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతిని ప్రతి ఒక్కరూ సమన్వయంతో రాజకీయాలకతీతంగా పని చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికీ ఇక్కడ మౌలిక వసతులు సరిగా లేవని త్వరలో ప్రతి కార్యాలయానికి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో మంచినీటి సమస్య పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో అధిక వర్షాభావ పరిస్థితులు ఉండడంతో రాయచోటి నియోజక వర్గంలోని పలు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నివారిం చేందుకు నూతన బోర్లు వేసి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇకనుంచి కొత్తగా మంజూరయ్యే ఇళ్లకు ప్రభుత్వం 4 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి మం జూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్కీం గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు మంత్రివర్యులు సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చు కుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కూట మి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గతంలో ఎవరు చేయని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాబోయే దీపావళికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాజధాని ఏదో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉండేదని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధానిగా ముఖ్య మంత్రి వర్యులు అ మరా వతి అభి వృ ద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాయల సీమ ప్రాంతాన్ని రత నాల సీమగా అభి వృద్ధి చేయడం జరు గుతుందన్నా రు.

CHANGE OF NAME

I,AULA NARAYANA(old name), s/o AULA PEDDA YELLAIAH, passport No.C1295793, Resident of D.No:-7-7231, vidhyanagar, badvel (Po&Mandal), ysr kadapa Dist,A.P. Here by declare that I have changed my name as **AVULA NARAYANA (New Name) s/o AULA PEDDA YELLAIAH.**

అధికారులు సహకరిస్తే ఆదర్శమండలంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : అధికారులు సహకరిస్తే చెన్నూ రు ను ఆదర్శ మం డలంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని కమలాపురం శాసనసభ్యు లు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని సభా భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా మండలంలో డ్రైనేజీ వ్యవస్థ చక్కదిద్దాలని, ఎక్కడ ఏ పనులు అవస రమో అక్కడ ఆ పనులను గుర్తించాలన్నారు. సిసి రోడ్లు వేయాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధికి సహ కరించాలని కోరారు. ఏ పని ఎక్కడ అవసరమో అక్కడికి వెళ్లి ఆ పనిని గుర్తించాలన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్ర మం చాలా మంచి కార్యక్ర మం అని రైతులు వ్యవ సాయంపై అవగాహన పెం పొందించు కోవాలని తెలిపా రు. ఈకార్యక్రమంలో వ్యవసా యానికి సంబంధిం చిన అధికారులు అందరూ ఉంటారని తెలిపారు. జాతీయ రహదారి పనులను త్వరలోనే చేపడుతారని, ఎక్కడ ట్రాన్స్కో సమస్యలు ఉన్నాయో అక్కడికి వెళ్లి పరిష్కరిం చాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, సీఐ పురు షోత్తం రాజు, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిటి వెంకటరమణ , అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధిక వర్షాలకు అరటిలో తీసుకోవలసిన జాగ్రత్తలు

విశాలాంధ్ర - రాజంపేట: రాజం పేట ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు మండల పరిధి లోని ఊటుకూరు, పోలి గ్రామాల పరిధిలో అరటి తోటలను పరిశీ లించి వర్షాలు ఆగిన తర్వాత సాధ్యమైనంత త్వరగా వరద నీటి ని తోట నుండి బయ టకు పంపి భూమి ఆరే విధముగా చేసు కుని పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. నేల ఆరిన తర్వాత గొర్రుతో అంతరసేద్యం చేసి ప్రతి మొక్కకు 100 గ్రాములు యూరి యా మరియు 80 గ్రాములు పొటాష్ ను 20 నుంచి 25 రోజుల వ్యవధిలో 3 సార్లు వెయ్యాలి. గాలిలో అధిక తేమ కారణంగా సిగటొక ఆకుమచ్చ తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది,దీని నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లి లీటర్ నీటికి కలిపి జిగురు మందుతోపాటు పిచికారి చేయాలి. అరటి దుం పలు కుళ్ళిపోకుండా నివారించడానికి కాపర్ ఆక్సి క్లోరైడ్ మూ డు గ్రాములు లీటర్ నీటి కలిపి దుంప చుట్టూ తడిచే విధంగా పోయాలి. దుంప కుళ్ళు ఆశించిన మొక్కలను గుర్తించి 25 గ్రాములు బ్లీచింగ్ పౌడర్ లీటర్ నీటి కలిపి మొదలు తడిచేలా పొయ్యాలి. తర్వాత మొక్కల మొదలల్లో 50 గ్రాములు సూడో మొనస్, 250 గ్రాములు వేపపిండితో కలిపి మొక్కలకు వెయ్యా లి. ముంపు నీరు పోయిన వెంటనే ఆకులు, గెలలు బాగా తడిచేలా 13.0.45 లేదా 0.0.50 ను 5 గ్రాములు మార్చి లీటర్ నీటికి కలిపి 3 రోజుల వ్యవధిలో 3 సార్లు పిచికారి చేసుకోవాలి. అలాగే నేల ఆరిన వెంటనే ఆకులు,లేత గెలలపై 5 గ్రాములు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లీటర్ నీటికి జిగురు మందుతో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ కే.పూర్ణచంద్ర,రైతులు పాల్గొన్నారు.

.. అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి) భాగంగా 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనుల కు శంకుస్థాపనలు చేయడం జరుగుతుం దన్నారు. దీంతో పలు గ్రామాలలో సందడి వాతావరణం నెలకొందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్య పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లాలో ఈనెల 14,15,16 తేదీల్లో భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వ హణ శాఖ అధికారులు 24,7 అప్రమత్తం గా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం, జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేం దుకు సిద్ధంగా ఉండాలని అతి భారీ వర్షా లు పడే ప్రాంతాలలో ప్రజలకు ముందస్తు గా సమాచారం ఇచ్చి వారిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్ లు పంపి అలర్ట్ చేయాల న్నారు. ప్రతి అధికారి కమ్యూని కేషన్ గ్యాప్ లేకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని మంత్రివర్యులు తెలిపారు.

గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు చిగురిస్తున్నాయి

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామ పంచాయతీలకు కొత్త వెలుగులు వస్తున్నా యని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. సోమ వారం రాజం పేటలోని స్వగృహంలో మాట్లా డుతూ పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామా ల్లో మళ్లీ కొత్త వెలుగులు చిగురిస్తున్నా యి. ఐదేళ్లుగా దూరమైన అభివృద్ధికి ఇప్పుడు రెక్క లొస్తున్నా యి. ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందించిన 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన నిధులు మొత్తంగా రూ.4,500 కోట్లు కూటమి ప్రవుత్వం వెచ్చిస్తుందని వారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనేందు కు పల్లెపండుగే నిదర్శనం. గ్రామాల అభి వృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.

చెరువును తలపిస్తున్న అంకమ్మనగర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కోడూరు టౌన్ 5 వార్డు అంకమ్మనగర్ వీది చెరువును తలపిస్తున్నది. సోమవారం కురిసిన వర్షానికి నీరు ఎక్కువ అయిపోయి ఇంటిలో నుంచి బయటకి రావాలంటే బయపడుతున్నారు. ఆ వీధి అపరిశుభ్రంగా మారిపోయింది. చెత్త, చెదారం వర్షపు నీరు అంతా కలుషితమైంది. దోమలు పెరిగిపోయి చిన్నపిల్లలకు డెంగ్యూ వైరస్, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబం దిత అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించి ఇబ్బందులను తొలగించాలని అంకమ్మనగర్ ప్రజలు కోరుతున్నారు.

8వ విడత ప్రభుత్వ భూ పంపిణి జరిగేనా ?

విశాలాంధ్ర - వేముల : సెంటు భూమిలేని నిరుపేదలు బడుగు బలహీన వర్గాల చిరకాల కోరిక ప్రభుత్వం పంపిణి చేసే భూ పంపిణి లో రెండు ఎకరాలు అయినా కేటాయిస్తారుదాని ద్వార తమ జీవన శైలిని మార్చుకోవచ్చు అని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు అయితే ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేసే డికెటి భూములు సామాన్య ప్రజానికానికి కాకుండా పేరు మోసిన రాజకీయ నాయకుల అనుచరులకు, మండల స్థాయి అధికారుల సిఫారసు మేరకు జరిగినవే అని సామాన్యులు వాపోతున్నారు ప్రస్తుతం అయినా సమాన్య ప్రజల కోసం వేముల మండలంలో 8వ విడత ప్రభుత్వ భూ పంపిణి చేపట్టి అధికారులు సామాన్యుల కల నేరవేరేలా చూడాలి అని సామాన్య ప్రజలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. వేముల మండల పరిధిలో దాదాపుగా అన్ని రెవిన్యూ గ్రామాలలో 37611 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నవి ఇప్పటి దాక ఏడూ విడతలలో ప్రభుత్వ భూ పంపిణిచేసారు అందులో భాగం గా మొదటి భూ పంపిణి లో 58 ఎకరాలు,రెండవ భూపంపిణి లో 157 ఎకరాలు, మూడవ భూ పంపిణి లో 459ఎకరాలు ,నాల్గవ భూ పంపిణి లో722ఎకరాలు, 5 వ భూ పంపిణి213 ఎకరాలు ,6 వ భూ పంపిణి 71 ఎకరాలు, 7వ భూ పంపిణిలో 64 ఎకరాలు ప్రభుత్వ భూములను పంపిణి చేసారు. ఈ ఏడూ విడతలలో దాదాపు1744 ఎకరాలు పంపిణిచేసారు. అయితే అందులో అధికంగా అగ్రకులాల వారికే ప్రాధాన్యత ఇచ్చారుఅని కేవలం కంటి చూపు చర్యగా బడుగు బలహీన వర్గాలకు తక్కువ భూమిని కేటాయించారు అని బడుగు బలహీన వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండల వ్యాప్తం గా గ్రామాల వారిగా ప్రభుత్వ భూములు వందలనుండి వేల ఎకరాలు ఉన్నాయి. గొందిపల్లె రెవిన్యూ లో 1544 ఎకరాలు ,గొల్లలగూడూరు లో 404 ఎకరాలు,చింతలజూటూరులో 1588 ఎకరాలు, చాగలేరులో 2051 ఎకరాలు, నల్లచెరువు పల్లెలో 5403 ఎకరాలు ,పెండ్లూరు లో 1669 ఎకరాలు, పెద్దజూటూరు లో 3444 ఎకరాలు, పెండ్లూరు లో 856 ఎకరాలు,మీదిపెంట్ల లో 5914 ఎకరాలు, వి కొత్తపల్లె లో 2142 ఎకరాలు, వేములలో 4538 ఎకరాలు,వేల్పులలో 4431 ఎకరాలు మండల పరిదిలో మొత్తం 37611 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్న సామాన్య ప్రజలకు భూ పంపిణిద్వార భూములను కేటాయించలేదు అదికాక మండల హెడ్ క్వాటర్స్ కి చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలో డికెటి ఇవ్వరాదు అని జి ఓ ఉన్నది అటుపక్క యురేనియం పరిసర ప్రాంతంలో కుడా డికెటి లను ఇవ్వవ కూడదు అని నిబంధల మేరకు దాదాపుగా 7 గ్రామా పంచాయితీలు మండల కేంద్రానికి 5 కిలో మీటర్ల పరిధిలో ఉన్నాయి మిగిలిన గ్రామా రెవెన్యూ లలో ఉన్న లబ్దిదారుల ఎంపికలో సామాన్య ప్రజలకు ప్రాధాన్యత ఇస్తారో ఇవ్వరో తెలియదు అందులో స్థానిక రెవిన్యూ పంచాయితి లో ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తారు మిగిలిన రెవెన్యూ పంచాయితి ప్రజల కోరిక నెరవేరే అవకాశం లేదు. దానివల్ల మండల సామాన్య ప్రజానీకం 8 వవిడత ప్రభుత్వ భూ పంపిణి జరిగేనా సామాన్యుల కల నెరవేరేనా అని అభిప్రాయపడుతున్నారు.

అనాధాశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి పట్టణంలోని తిరుపతి నాడు కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అనాధాశ్రమాన్ని సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్చన స్కూల్ అధినేత మదన్మోహన్ రెడ్డి ఎంతోమంది అనాధలకు ఆశ్రయాన్ని కలిగిస్తూ అనాధాశ్రయాన్ని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మదన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మదన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు రక్షణ కరువు.!

యదేచ్ఛగా డీకేటి భూములు రిజిస్ట్రేషన్లు అడిగే వారే కరువాయే..

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట రెవిన్యూ డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములకు రక్షణ కరువు అవుతుంది. ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే అక్కడ పాగా వేసి కొందరు భూ ఆక్రమణదారులు నేతల అండదండలతో, అధికారులను అడ్డం పెట్టుకుని ఇష్టా రాజ్యాంగ భూ అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పడంలో సందేహం లేదు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు నిదర్శనమే పుల్లంపేట మండలపరిధిలోని తిప్పయపల్లి సర్వేనెంబర్ : 621 లోని 4ఎకరాల 32 సెంట్లు భూమిని బావికాడపల్లి ఎగువపల్లికి చెందిన ఆర్‌ఎ సుధాకర్, భాషం, చంద్రబాబు కు 621-ఏ 1-బి అడంగల్ నమోదుచేసుకుని ఆణువంశిక ధ్రువీకరణ పత్రం చేసుకుని 2ఎకరాల 16సెంట్లు రిజిస్ట్రేషన్ చేయించి మిగిలిన 2ఎకరాల 16 బాష్యం అనిల్ కుమార్ కు చేయించడంతో సయ్యద్ సామీర్ బాషా కు చెందిన సర్వేనెంబర్ : 621 భూమిని 621-ఏ గా 1బి అడంగల్, ఆణువంశిక ధ్రువీకరణ పత్రం చేయించుకుని, రూ 8 లక్షలకు విక్రయించి రిజిస్టర్ చేయించి శని, ఆదివారాలు సెలవు దినం కావడంతో అ భూమి చుట్టు ఫినిసింగ్ చేయించాడని బాధితుడు సయ్యద్ షామీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గత సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు విచారించి న్యాయం చేయాలని కోరుతున్నారు.



ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరల సవరణ పైన గెజిట్ జారీ

విశాలాంధ్ర-రాయచోటి : ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ ఖరారు చేసింది. రిటైల్ దుకాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. ఈ నెల 16వ తేదీ నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. ఇదే సమయంలో ప్రభుత్వం తాజాగా లిక్కర్ ధరల సవరణ పైన గజెట్ జారీ చేసింది. ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధరపై అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ సవరణ చేసింది.

ప్రివిలేజ్ ఫీజు వసూలు :

కూటమి ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం విధానం ఈ నెల 16 నుంచి అమలు కానుంది. ఇప్పటికే కొత్త షాపులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసారు. భారీ స్థాయిలో టెండర్లు దాఖలయ్యాయి. లాటరీ పద్దతితో దుకాణాలు ఖరారు చేసి ఈ నెల 16వ తేదీ నుంచి అమ్మకాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో ప్రభుత్వం తాజాగా భారత్‌లో తయారయ్యే విదేశీ మద్యం ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధరపై అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ సవరణ చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద ఎమ్మార్పీ ధరలో చిల్లర కాకుండా తదుపరి పది రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ధరల పై క్లారిటీ :

ఏదైనా ఐఎంఎఫ్ఎల్ బాటిల్ ఎమ్మార్పీ ధర రూ 150.50గా ఉంటే ఆ దానిని రూ 160 వసూలు చేయనున్నారు. ఈ మేరకు ప్రివిలేజ్ ఫీజు అదనంగా పెంచింది. క్వార్టర్ బాటిల్ ధర 90.50గా ఉంటే ఏపీఎఫ్ కలిపి దాని ధర 100 రూపాయలు అవుతుంది. అయితే, క్వార్టర్ మద్యం ధర రూ 99గా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో, రూ 100 ధరగా ఉంటే అందులో రూపాయిని మినహాయించి రూ 99కే విక్రయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మద్యం దుకాణాల టెండర్లకు ముగిసే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 89,643 వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, గడువు ముగిసే సమయానికి చాలా చోట్ల దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో వేచి ఉండడం, కొందరు వ్యాపారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవడంతో మొత్తం దరఖాస్తులు 90 వేల దాటొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

అందుబాటులో అన్ని బ్రాండ్లు

దరఖాస్తుల ద్వారా ప్రభుత్వం రూ 2 వేల కోట్ల మేరకు ఆదాయం సమకూరుతుందని అంచనా వేసారు. అయితే, రూ.1800 కోట్లపైనే ఖజానాకు ఆదాయం వచ్చిందని చెబుతున్నారు. ఇప్పటికే దాఖలైన టెండర్లను ఈ నెల 12,13 తేదీలలో పరిశీలన చేయనున్నారు. 14వ తేదీన జిల్లాలలో కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపుల కోసం లాటరీ తీసి టెండర్ ఖరారు చేయనున్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రైవేటు మద్యం షాపులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన అన్ని బ్రాండ్ల మద్యం తిరిగి అన్ని దుకాణాల్లోనూ అందుబాటులోకి రానుంది.

రాయుడు కాలనీలో విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటిలోని రాయుడు కాలనీకి చెందిన విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. రాయచోటి పట్టణం డైట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే:ఎస్సైరామ కృష్ణ హెచ్చరిక



విశాలాంధ్ర-అట్లూరు : వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుకు వెళ్లడం తప్పదని అట్లూరు రామకృష్ణ అన్నారు. స్థానిక కొండూరు పోలీస్ స్టేషన్ బద్వేల్ కడప ప్రధాన రహదారిలో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీచేపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీనివల్ల ఏ తప్పు చేయని ఎదుటి వ్యక్తులు ప్రాణాల పోతున్నాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా నడుపుతూ ఎక్కువ వేగంతో వెళ్లడంతో ప్రాణాలు పోతున్నాయన్నారు. దీనివల్ల ఎన్నో కుటుంబాల్లో విషాదాలు నెలకొంటున్నాయి అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని అలాగే తలకు హెల్మెట్ ధరించాలని కారు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని, లైసెన్స్ లేనివాహనాలకు అపరాధ రుసుములు విధించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ పుల్లయ్య, సిబ్బంది భాస్కర్ శ్రీను సుబ్బయ్య పాల్గొన్నారు.

కిక్కులో... లక్కు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లాలు సోమవారం మద్యమం దుకాణాల లాటరీ డ్రా కొందరికి లక్కు వరించింది. జిల్లా పరిధిలోని 111 మద్యం దుకాణాలకు 2106 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో దుకాణాలకు లాటరీ డ్రా మద్యమం దుకాణాలు కేటాయించారు. డ్రాలో తగిలిన వారు ఆనందంలో మునిగిపోగా, తగలని వారు నిరుత్సాహంతో వెనుతిరిగారు. దరఖాస్తుకు రెండు లక్షల రూపాయలు నాన్ రేప్ అండ్ డబుల్ అమౌంట్ చెల్లించారు. ఒక్కొక్కరు 10 దరఖాస్తులు కూడా చేసుకున్నారు. మద్యం దుకాణం రాకపోవడంతో నిరుత్సాహ పడ్డారు. జిల్లా నలుమూలల నుంచి దరఖాస్తు చేసుకున్న వారు సోమవారం రాయచోటి పట్టణం అజయ్ ఫంక్షన్ హాల్‌కు ఉత్సాహంగా వచ్చారు. డ్రాలో షాపు వచ్చినవారు ఆనందంతో వెళ్తుండగా రానివారు. నిరుత్సాహంతో వెళ్లారు. డ్రా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైవియూ రిజిస్ట్రార్ రాజీనామా ఆమోదం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్యులు తప్పెట రామ ప్రసాద్ రెడ్డి రిజిస్ట్రార్ ఇన్చార్జ్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా విధుల నుంచి రిలీవ్ చేయాలని ఉపకులపతిని కొద్దిరోజుల కిందట కలిసి కోరారు. ఆయన విజ్ఞాపన మేరకు ఇన్చార్జి రిజిస్ట్రార్ విధుల నుంచి రిలీవ్ చేసినట్టు వై వి యూ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి వెల్లడించారు.

ఆకలి తీరేదెన్నడు.. భారత్ వికసించేదెప్పుడు.. తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఒక వైపు మోడీ గారు వికసిత భారత్ అంటుంటే మరొకవైపు దేశంలో ఆకలి కేకలు వినిపించడం దురదృష్ట మని ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం ప్రపంచ ఆకలి సూచీలో దేశాలలో భారత్ స్థానం 105కు చేరిందన్నారు. సీరియస్ కేటగిరి లో 45 దేశాలు వుంటే అందులో భారత్ ఉందన్నారు. మన పొరుగు దేశాలైన బంగ్లా దేశ్,నేపాల్,శ్రీలంక మనకంటే మెరుగైన స్థానంలో ఉన్నాయని, దేశం లో 13.7 శాతం మంది పోషకాహార లోపంతో ఉన్నారని తెలిపారు. ఇది దేశానికి సిగ్గు చేటు అన్నారు. ఇప్పటికై నా వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్ అన్న గురజాడ సూక్తితో స్ఫూర్తిని పొంది దేశంలో ఆకలి కేకలు వినబడకుండా ,పోషకాహార లోపం లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.

బుడ్డ శనగ విత్తనాల కొరత : రాష్ట్రంలో,ప్రత్యేకించి రాయలసీమ,ప్రకాశం జిల్లాల్లో రబీలో బుడ్డ సెనిగ ప్రధాన పంట సాగు చేస్తారని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్ప టికే రబీ సీజన్ ప్రారంభమయిందని, బుడ్డ శెనిగ విత్తనా ల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఒక్క కడప జిల్లాలోనే 82261 హెక్టార్లలో రబీలో బుడ్డశనగ వేస్తారన్నారు. 72 386 క్వింటాళ్ల అవసరం ఉందని, ప్రస్తుతానికి 3223 క్వింటాళ్ల మాత్రమే వచ్చాయని తెలిపారు. పాత బకాయి లు ప్రభుత్వం చెల్లిస్తేనే ఈ రబీకి బుడ్డ సెనిగ విత్తనాల సేకరించి సరఫరా చేస్తామని సరఫరాదారులు అంటు న్నారు.ప్రభుత్వం వెంటనే విత్తన సరఫరాదారులకు పాత బకాయిలు చెల్లించి రబీలో బుడ్డశనగ విత్తనాల కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి వెల్లడించారు.

పలు గ్రామాల్లో సిసిరోడ్లకు భూమి పూజ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మాండల పరిధిలోని దేవలం పల్లి , పందిళ్లపల్లి , కుర్నూతల వడ్డెపల్లి గ్రామాలలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు" రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు శంకుస్థాపనలు చేసిన పనులన్నీ వచ్చే సంక్రాంతి పండుగ లోగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,టీడీపీ మండల యువ నాయకులు మదన్ మోహన్ , మాజీ జడ్పీటీసీ రెడ్డెయ్య యాదవ్ , కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య , రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ , దేవానంద రెడ్డి , జనార్దన్ రెడ్డి , యాగంటి సుధీర్ , మాండ్ల రామాం జనేయులు , మూగి వెంకటరమణ , వెంకట్రామిరెడ్డి , యోగంజనేయులు ,బుల్లెట్ రమణ , బడుగు రామయ్య , అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

'మీ కోసం' ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత : ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి : ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో, పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించాలని, వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిం చాలని, సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులు గానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయాలని పోలీసు అధికారు లను ఆదేశం చారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడా నికి సహాయం చేశారు. సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని, సమస్యను గూర్చి చింతించకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని ఎస్పీ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు.

నియోజకవర్గంలో కానరాని పల్లెపండుగ

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటే రాజంపేట నియోజకవర్గం మండలాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు, ఆగస్టు 23వ తేదీన ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా 13 వేల 326 గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పంచాయతీ సర్పంచ్ తీర్మానం తో పాటు మండల ఎంపీపీ తీర్మానంతో సోమవారం పనులను ప్రారంభించి వచ్చే సంక్రాంతి కల్లా దృధ నిశ్చయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రారంభించారు రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లె మండలంలో గ్రామసభల ద్వారా అనేక సమస్యలను గుర్తించిన రాజంపేట నియోజకవర్గంలోని మండలాలు వాయిదా పడడంతో గుర్తించిన రోడ్లు, డ్రైనేజీలు,వీధిలైట్లు, మురికి కాలువలు ,వీటితోపాటు రోళ్ళమడుగు మంచినీటి పథకం ద్వారా మండల ప్రజలకు శాశ్వత మంచినీటి పథకం ద్వారా ఇంటింటికీ కుళ్లాయి, ఝరికోన ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా సాగునీరు,పింఛా ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు, రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం, రాయచోటి సుండు పల్లె, పింఛ,రాయవరం, రెండు వరుసల ప్రధాన రహదారి,అలాగే మండల కేంద్రంలో డ్రైనేజీ ఏర్పాటు, పురవీధులలో సిసి రోడ్లు, మండల పరిధి లోని అనేక గ్రామాలకు రహదా రులు ఏర్పాటు తోపాటు మౌలిక సదుపాయాల కల్పన గ్రామ సభలలో గుర్తించారు, అయితే తెలుగుదేశం పార్టీ నాయకుల వర్గ పోరుతో అభి వృద్ధి ఆటకెక్కినట్లు అయింది,

ఇప్పటికైనా అధిష్ఠానం గుర్తిం చి రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లె మండ లాన్ని అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుకుంటు న్నారు, మండల అభివృద్ధి అధికారి ఎస్ సుధాకర్ రెడ్డిని వివరణ కోరగా రాజంపేట నియోజకవర్గం మాత్రం పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు వాయిదా పడినట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా 5050 మంది ఎస్సీ, ఎస్టి అభ్యర్థులకు ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల కోసం డీఎస్సీలోఇచ్చే ఉచిత శిక్షణ కోసం దర ఖాస్తులు చేసుకోవాలని కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ అర్హత కలిగి ఉండి, వార్షిక ఆదాయం రూ2.50 లక్షల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థు లు ఈనెల 21వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 27న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగు తుందన్నారు. మెరిట్ లిస్టు ప్రకారం ఉచిత డీఎస్సీ శిక్షణ తీసుకునేందుకు ఎంపిక చేయబడతారన్నారు.

లక్కీడ్రాలో మండలానికి రెండు మద్యం షాపులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : రాష్ట్ర ప్రభుత్వంపై ప్రైవేటు మద్యం దుకాణాలకు టెండర్లు నియమించడంతో బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన 122, టెండర్ల ద్వారా మద్యం షాపును చిలమల నారాయణ యాదవ్, రెండో 123 మద్యం షాపు పూజ శివయ్య యాదవ్ లాటరీ ద్వారా టెండర్లు దక్కించుకున్నారు. షాప్ నెంబర్ 32, 122, మల్లేపల్లి శ్రీరామ్ నగర్ చెందిన నారాయణ యాదవ్ 29 మద్యం షాప్ నెంబర్ 123 దరఖాస్తు లాటరీలో విజేతగా మద్దిరెడ్డిపల్లె యాదవ్ నగర్ చెందిన పూజ శివయ్య యాదవ్, దక్కించు కున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో జిల్లా ఎక్సైజ్ శాఖ అనుమతితో మద్యం షాపులకు అనుమతిని కల్పించారు.

ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న రైల్వే అప్రోచ్ రోడ్డు

పట్టించుకోని రైల్వే అధికారులు - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు





విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల పరిధిలోని పాత తహశీల్దార్ కార్యాల యం, జూనియర్ సివిల్ కోర్టు సమీపం నుండి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారిలో రైల్వేఅధికారులు కల్పించిన అప్రోచ్ రోడ్డు గుంతల్లో వర్షపు నీరు, మరో వైపు రోడ్డంతా బురద మయంగా మారి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రైల్వేఅండర్ బ్రిడ్జి నిర్మాణం వలన ఈ రహదారిలో వెళ్లే వాహనదారులు, మోటర్ బైక్ లు, పాదచారులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేస్తే అనారోగ్యానికి గురి కాక తప్పడంలేదు. అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే కాంట్రాక్టర్లు స్వలాభం కోసం చూస్తున్నారే గాని వాహనదారులు పడుతున్న రహదారి ఇబ్బందులను పట్టించు కోకుండా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటు రైల్వే అధికారులు గానీ, అటు రాష్ట్ర ప్రభుత్వం గాని,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి గానీ, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గానీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. వర్షం సమయంలో ఈ రహదారిలో వెళ్లే వాహనాలు బురదకు జారి అదుపు తప్పి కింద పడిపోయి గాయాలకు గురౌతాన్నారు. మోటర్ బైక్ లు, ఆటోలు, కార్లు, జీబులు బురదలో కూరుకుపోతే గడ్డకు రావడానికి అవస్థలు పడుతున్నారు. బురదలో పడిపోయిన వారికి బురద బట్టలకు, ముఖానికి అంటుకోవడంతో మనిషిని గుర్తు పట్టలేక పోతున్నారు. ఈ రహదారి నుండి 5 గ్రామపంచాయతీలు కె బుడుగుంటపల్లి, ఉల్లగట్టుపోడు, విపిఆర్ కండ్రిక, సూరపురాజుపల్లి, గంగరాజు పోడు గ్రామ పంచాయితీ ప్రజలు, ప్రభుత్వ హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలు మరియు ఎస్సీ,బిసి వసతి గృహాల విద్యార్థిని విద్యా ర్థులు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. ఈ రహదారిలో రాత్రి సమయాల్లో పోవాలంటే వాహనదారులు, పాదచారు లు భయాందో ళనలు చెందుతున్నారు. రైల్వేకోడూరు ఏరియా నుండి ఏడాదికి రైల్వేకి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం గా వ్యవహరిస్తు న్నారని వాహనదారులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఈ రహదారిలో కేంద్ర మంత్రు లు, రాష్ట్ర మంత్రులు ప్రయాణిస్తారని తెలిస్తే తక్షణం అధికారులు కాంట్రాక్టర్లను ప్రాధేయపడుకుని వారి ద్వారా గుంతలకు మట్టి తోలించి శభాష్ అనిపించుకుం టారు. ఈ రోడ్డు బాగుచేయమని ప్రజలు, వాహనదారులు నోరు తెరిచి మొత్తుకున్నా రైల్వే అధికారుల చెవికి గాని, ఎంపి మిధున్ రెడ్డి చెవికి గాని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చెవికి గాని ఎక్కలేదని విమర్శిస్తున్నారు. ఓట్లకు డబ్బులు ఇచ్చి కొనుక్కున్నాం ఇక ప్రజలతో మాకు ఎంపని అనే ధీమాతో ఎంపి, ఎమ్మెల్యే ఉన్నారని స్థానికులు బాహటంగా విమర్శిస్తున్నారు. ఎన్నికలు వస్తే ఓటర్లకు డబ్బులు ఇచ్చి ఓటును కొనుక్కుంటాం అనే ధోరణిలో రాజకీయ నాయకులు ఉన్నారని సమాచారం. ఎన్నికల సమ యంలో ఓటుకు డబ్బులు తీసుకోకుండా నిజాయితీగా ఓటు అనే ఆయుధంతో ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పాలని స్థానిక ప్రజలు చర్చించుకుంటు న్నారు. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు దుస్థితి,ప్రజల తలరాతలు మారలేదు.

రహదారిపై పడిన చెట్లను తొలగించిన సర్పంచ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కడప రేణిగుంట జాతీయ రహదారి నుండి సూరపు రాజు పల్లికి వెళ్లే ఎగవసూరపు రాజుపల్లి వద్ద ప్రధాన రహదారిపై పడిపోయిన చెట్లను ఏకగ్రీవ సర్పంచ్ దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు రంగప్రవేశం చేసి కూలీ మనుషుల ద్వారా చెట్లను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కృషి చేశారు. సోమవారం కురిసిన వర్షాన్ని లెక్కచేయకుండా పంచాయితీలో పర్యటించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేశారు. సర్పంచ్ పనితీరు పట్ల పంచాయితీ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రూ.10లక్షల పనులకు

భూమిపూజ

అట్టహాసంగా పల్లె పండుగ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన పల్లె పండుగ -పంచాయతీ వారోత్స వాల కార్యక్రమం ఎర్రగుంట్ల మండలం లో సోమవారం అట్టహాసంగా ప్రారంభ మైంది. ఈ సందర్భంగా తిప్పలూరు గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించ తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డి నేటర్ దేరంగుల జగదీష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ సారధ్యంలో స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆది నారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో అభివృద్ధి పరుగులు పెడు తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ అంబటి పార్వతమ్మ, మాజీ ప్రభుత్వ సలహాదా రు అంబటి కృష్ణారెడ్డి, ఎంపీడీవో రమణయ్య, పంచాయతీరాజ్ ఏఈ వినయ్, ఏపీఓ గంగాభవానీతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచండి

అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : నగరంలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రం గా ఉంచా లని అదన పు కమిష నర్ కే. రాకేష్ చంద్రం సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా నాగరాజుపేట, జడ్పీ ఆఫీస్, ఎరుముక్కపల్లి ప్రాంతాలను శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. నాగరాజుపేటలో ముందుగా కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం, కార్మికులు అందరూ తమకు కేటాయించిన యూనిఫార్మ్ ధరించడం, వర్షం కారణంగా వారికి ఇచ్చిన రైన్ కోట్స్‌ను ఉపయోగించడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సానిటరీ సెక్రటరీకి ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యాలయం పరిసరాలలో ఉన్న అన్నా క్యాంటీన్ చుట్టూ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం , ఇన్‌ఛార్జి సెంటర్ ఇన్‌స్పెక్టర్ సునీల్ , నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల రూపకల్పనే పల్లెపండుగ: బిటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రతి గ్రామం లో మౌలిక వసతుల రూపకల్పనే పల్లెపండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి తెలిపారు. మండల పరిధిలోని ఎరిపల్లె గ్రామంలో సోమవారం పల్లెపండుగ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను ఏర్పాటు చేయడమే పల్లెపండుగ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. సోమవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు పల్లెపండుగ కార్యక్రమం ఉంటుందన్నారు. కాగా ఆయన సిమెంటు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.4500కోట్లతో సిసి రోడ్లు నిర్మాణాలకు ఎన్డీయే ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయి వసతులను కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నా రు. అలాగే 25వేల గోకులాలను నిర్మించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇక పులివెం దుల మండలానికి సంబంధించి 60నుంచి 70లక్షల వరకు వివిధ రకాల అభివృద్ధి పనులకు ప్రతిపాద నలు వచ్చాయన్నారు. అత్యవ సరమైన వాటికి తొలి ప్రాధా న్యతనిస్తామన్నారు. అది కూడా గ్రామస్తుల ఆమోద యోగ్యం మేరకు పనుల నిర్మాణం జరుగుతుందన్నారు. గత వైసీపీ పాలనలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఏ గ్రామంలోనూ అంగుళం కూడా అభివృద్ధి జరుగలేదని తెలిపారు. ఇలాంటి దుస్థితి రాకుండా ఉండేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లెపండుగ పేరిట సరికొత్త ప్రాయోజిత కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో గ్రామాలన్నీ పూర్తిస్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటాయని ఇదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలకు ప్రజలు కూడా భాగస్వాములుకావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, బిటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె విస్తోన్న ప్రగతి !

జోరుగా అభివృద్ధి పనులు- వీధి దీపాలు, తాగునీటికి అడుగులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పల్లెలు ప్రగతివైపు అడుగులు వేస్తున్నాయి. నిధు లు లేక కునారిల్లుతున్న పంచా యతీలకు ఎన్డీఏ ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులి చ్చి సాంత్వన కలిగించి చింది. వీధిదీపాలు, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్ప నకు జోరుగా అడుగులు పడుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బిల్లుల బకాయిలకు మళ్లించింది. దీంతో పంచాయతీలు నిధు లు లేక దాదాపు అచేతనా వస్థకు చేరాయి. వీటికి పూర్వవైభవం తీసుకువస్తామని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాటి చ్చారు. ఆ మేరకు ఎర్రగుంట్ల మండలంలోని 17 గ్రా మ పంచాయతీలకు రూ. 38,82,956 నిధులు అందు బాటులోకి రావడం తో అభివృద్ధి పనులు జోరం దుకోను న్నాయి. 2011 జనాబా లెక్కల ప్రకారం మండలంలోని చిలమకూరుకు రూ.6,91,693 చిన్నదండ్లూరు రూ. 1,89,277 చిర్రా జుపల్లె రూ. 2,40, 338 హను మన గుత్తి రూ. 2,47, 622 ఇల్లూరు రూ. 1,05,669 కదిరి వారి పల్లె రూ. 1,04,511 కలమల్ల రూ. 6,95, 677 వై కోడూరు రూ. 1,13,142 మాలెపా డు రూ.2, 01, 553 నిడిజువ్వి రూ.1,37,777 పి వెంక టాపురం రూ.50, 740 సున్నపురాళ్లపల్లె రూ.95,709 పెద్దన పాడు రూ.1, 13,401 పోట్లదుర్తి రూ.5,00, 576 తిప్పలూ రు రూ. 1,79,432 తుమ్మలపల్లె రూ.1,43, 636 వలసపల్లె రూ.72,203 ఆర్థిక సంఘం నిధులు మంజూర య్యా యి. పంచాయతీలకు ఆర్థికసంఘం నిధులే ప్రధాన ఆధారం. వైకాపా ప్రభుత్వం ఈ నిధులను దారి మళ్లిం చడంతో అభివృద్ధి పనులే కాదు తాగు నీరు, పారి శుధ్యం, వీధి దీపాలు వంటి కనీస అవసరాలు తీర్చేం దుకు వీలు లేకుండా పోయింది. ఎన్డీఏ ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను ఖాతాల్లో జమ చేయడంతో ఊరట కలిగింది.

శివ సూర్య హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - మైదుకూరు : 1999-2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం శ్రీ శివ సూర్య స్కూల్ సాయి నాథపురం,మైదుకూరు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అప్పటి కరస్పాండెంట్ లింగాల సూర్యనారాయణ రెడ్డి దంపతులు, ప్రస్తుత కరస్పాండెంట్ యస్. పోతులూరయ్య, యస్ భాస్కర్, యం.గిరి బాబు మొదలైన వారు పాల్గొన్నారు. అలాగే అప్పటి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం ముదావ హం. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మన పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేసి, ఉద్యోగాలు సాధించడమే కాకుండా, క్రమశిక్షణకు మారుపేరుగా జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. అలాగే ప్రస్తుత తరాలు విద్యార్థులు సక్రమమైనటువంటి మార్గంలో ప్రయాణిస్తూ గురు పరంపర ని కొనసాగించినట్లయితే భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన వాళ్లమవుతామంటూ చక్కని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించిన బ్యాచ్మేట్ విద్యార్థి కోటయ్యగారి గురుమోహన్ కార్యక్రమం కొనసాగింపు కొరకు ఎంతో శ్రమ తీసుకోవ డం, అది చివరికి అందరి విద్యా ర్థుల అపూర్వ సమ్మేళ నానికి అంకురార్పణ జరిగింది. మరో విద్యార్థి బురుగొల్ల మనోహర్ సమూ హంలోని సభ్యు లందరికీ మరియు ఉపాధ్యాయులకు రుచికరమైనటు వంటి భోజనాన్ని ఏర్పాటు చేయడం, తోటి విద్యార్థులు మరిచిపోలేని సన్నివేశాలుగా మిగిలా యంటూ ఉపాధ్యా యుల మన్ననలతో కార్యక్రమం దిగ్విజయంగా ముగి సింది. పూర్వపు విద్యార్థిని విద్యార్థులచేత ఉపాధ్యా యులను పూల మాల, శాలువా, మెమెంటో సత్కరించారు. అదే విదంగా మనోహర్ ను సహాయ సేవా సంస్థ ద్వారా కరోనా సమయంలో పేదవారికి నిత్యావసర సరుకులు, అన్నదానం, మరియు రక్త దానం పై మిత్రులకు అవగాహన కల్పించి అత్యవసర సమయంలో రక్తదానం మిత్రులతో చేయించి ఇప్పటి వరకు (2015 నుండి)20 సార్లు రక్తదానం చేసిన పూర్వపు విద్యార్థి కోటయ్యగారి గురు మోహన్ ను ఇరువురిని సూర్య నారాయణ రెడ్డి మరియు విద్యార్థులు శాలువా పూల మాలలతో తో సత్కారం చేశారు.

రూ. 1.26కోట్లతో పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర - బద్వేలు : పల్లె పండుగ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని గోపవరం ఎంపీడీవో రామనాథరెడ్డి అన్నారు. నియోజకవర్గం లోని సోమవారంగోపవరం మండలంలో రూ,కోటి 26 లక్షల వ్యయంతో పల్లె పండుగ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రచాయి పేట గ్రామపంచాయతీలోని చెన్నవరంలో రూ, 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. జడ్పిటిసి జయరామిరెడ్డి జిల్లా పార్లమెంట్ రైతు కమిటీ కార్యదర్శి పల్లెం ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపీడీవో రామ నాథరెడ్డి మాట్లాడుతూ వారం రోజులు పాటు పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలన్నారు . మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామ న్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యదర్శులు నిఖిత శ్రీనివాసులు రెడ్డి విజయ్ కుమార్ పి ఆర్ ఏ ఈ శ్రీని వాసులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీహరి ఆయా శాఖాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయానికి దూరంగా బ్రాందీ షాపులు ఏర్పాటు చేయాలి



విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండవ అయోధ్యగా విరాజుల్లు తున్న ఒంటిమిట్ట కోదండ రామాలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో నూతన బ్రాందీ షాపులను ఏర్పాటు చేయాలని ఒంటిమిట్ట టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా ప్రభుత్వ లాంఛనాలతో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు సోమవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయమునకు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారని అన్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయము తిరుపతి తిరుమల దేవస్థానం ఆధీనంలోనికి చేరినప్పటి నుండి స్వామి వారి హుండీ ఆదాయము కూడా విపరీతంగా పెరుగుతుందని అన్నారు. ఏకశిలపై వెలసిన సీతారామలక్ష్మణ మూర్తులను దర్శించుకోవడానికి మహిళలు ఎక్కువగా వస్తూ ఉంటారని, ఈ నేపథ్యంలో ఒంటి మిట్ట కోదండ రాముని ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరం తరువాత నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపులను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

హెూంగార్డును పరామర్శించిన సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో విదులు నిర్వహిస్తున్న హెూంగార్డు రాజశేఖర్ కు చిట్వేల్ మండలం కందుల వారిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురయ్యాడు.మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.తిరుపతి సంకల్ప కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న హెూంగార్డు రాజశేఖర్ ను సోమవారం రైల్వేకోడూరు రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు పరామర్శించారు. మీకు తాము అండగా ఉంటాం అధైర్యపడవద్దు ఆరోగ్యం బాగౌతుందని భరోసా ఇచ్చారు. హెూంగార్డు ఆరోగ్యంపై సిఐ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సిఐ డాక్టర్లను కోరారు.సిఐ వెంట సుమన్, శివ తదితరులు పాల్గొన్నారు.

న్యూక్లియర్ ప్రయోజనాల కోసం నిర్వహణ రహిత

ట్రాన్సుఫార్మర్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలో సోమవారం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో న్యూక్లి యర్ ప్రయోజనాలు కోసం నిర్వహణ రహిత ట్రాన్సుఫార్మర్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి శ్రీనివాసులు రెడ్డి బార్క్ (బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్) సైంటిస్ట్ కల్పకం, చెన్నై వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూక్లియర్ విద్యుత్ ప్లాంట్ లో ఉపయోగించే నిర్వహణ రహిత ట్రాన్సుఫార్మర్ కు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంపార్టెన్స్ ఆఫ్ ట్రాన్స్ ఫార్మర్ ఇన్ మోడరన్ పవర్ సిస్టమ్స్, అడ్వాంటేజస్ ఆఫ్ ట్రాన్స్ ఫార్మర్ అండ్ రియల్ టైమ్ ప్రాబ్లమ్స్ ఇన్ ట్రాన్స్ ఫార్మర్ ఆపరేషన్ లు గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : సోమవారం మండల కేంద్రంలోని విరుపాక్షాలయంలో శివాలయంలో హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, లక్ష్మీ నరసింహ స్వామిఆలయలల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు గోవింద మాలదారులు రెడ్డయ్య రాజుతోపాటు పలువురు గోవింద మాలధారులు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని దర్శించుకు నేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది.

లాటరీ ద్వారా నూతన మద్యం షాపులు కేటాయింపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానం 2024-26 లో భాగంగా రైల్వేకోడూరు ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో మొత్తం 19 మద్యం షాపులకు లాటరీ ద్వారా అన్నమయ్య జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్, సూపరింటెండెంట్ లాటరీ ద్వారా కేటాయించారు. 44వ నెంబర్ నుండి 54 వరకు 11 షాపులు కోడూరు మండలానికి చెందిన విజయభాస్కర్ రెడ్డి,పల్లెటి వెంకటరమణ, విజయభాస్కర్ రెడ్డి, గిద్దలూరు రవితేజ,ఈపం ఈశ్వర్ రెడ్డి,ఉస్సు శంకరయ్య, పగడాల సుధీర్ కుమార్, అబ్బూరు రాజయ్యనాయుడు,కె మహెష్, విజయభాస్కర్ రెడ్డి,బనగని సుబ్రమణ్యం కు,55వ నెంబర్ నుండి 58 వరకు 4 షాపులు చిట్వేల్ మండలానికి చెందిన కాకర్ల శివప్రసాద్, వెంకటేష్ రాజు,కె శంకరయ్య,ఎం దివ్య కు,59వ నెంబర్ నుండి 62 వరకు 4 షాపులు ఓబులవారిపల్లి మండలానికి చెందిన వెంకటరమణ,సి మహెష్,కె మల్లీశ్వరి,కె నారాయణ రెడ్డి లకు లాటరీ ద్వారా మద్యం షాపులను కేటాయించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-కడప : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ అన్నారు. రమేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్ కుమార్ నియమితులైన సందర్భంగా సోమవారం స్థానిక ఐఎంఏ హాల్లో ఆత్మీయ సన్మాన సభ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రమేష్ కుమార్ మాట్లాడుతూ తనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిబద్ధతతో పనిచేస్తామన్నారు. ఉద్యోగులకు అందుబాటులో ఉండి వారి అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం సూపరిండెంట్ గోపాల్ రెడ్డి, వెంకటసుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ బత్తినయ్య, వనిషా, రవికుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆఫీస్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, చంద్రమౌళి, సీనియర్ అసిస్టెంట్ సత్య, ,సీనియర్ అసిస్టెంట్ సుధీర్ కుమార్,ఫైరోస్ భాష,శ్యామల, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,జిజిహెచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి

విశాలాంధ్ర- వల్లూరు : కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనులను, సంక్షేమ పనులను చేపట్టడం జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. వల్లూరు మండలం కస్తూర్బా పాఠశాలకు వెళ్లే రహదారిలో 10 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి పనులకు తొందరలోనే శ్రీకారం చుడదామని మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. అధికారులు జాప్యం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, జనసేన కమలాపురం నియోజవర్గం ఇంచార్జ్ ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో రఘురాం, ఎంఈఓ లిల్లమ్మ, మండల అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలు పరిష్కరిస్తాం

: తనూజా రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి అన్నారు.పీలేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని మహిళలతో ఆమె సమావేశ మయ్యారు. కొంతమంది మహిళలు వీది లైట్లు,రోడ్లు మరమ్మతులు పంచాయతీ కాలువలు సిసి రోడ్లు,త్రాగునీటి సమస్యలతోపాటు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకోవచ్చారు.ఆమె సాను కూలంగా స్పందిస్తూ ఎమ్మెల్లే కిషోర్ కుమార్ రెడ్డి ద్వారా అధికారుల దృష్టికి తీసుకోవెళ్లి ప్రతి సమస్య కు పరిష్కారమార్గం చూపుతామని హామీ ఇచ్చారు.

వేరు వేరు ప్రమాదాల్లో నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె, కురబలకోట, బి.కొత్తకోట మండలాలలో సోమవారం జరిగిన వేర్వేరు మూడు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు తీవ్రంగా గాయపడగా వారిని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. జిల్లా ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కడప జిల్లా, చెన్నూరు మండలం, నరసారెడ్డి పల్లికి చెందిన శివకాశి రెడ్డి(26) బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. విధులకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా మార్గ మధ్యంలోని కురబలకోట మండలం, చేనేత నగర వద్దకు రాగానే కారు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు. అలాగే మొలకలచెరువు మండలం, మద్దినాయునిపల్లి పంచాయతీ, ఎర్రంరెడ్డిగారిపల్లికి చెందిన తండ్రి కుమారులు రామచంద్ర58, శ్రీనివాసులురెడ్డి35, బైకులో సొంత పని మీద బి.కొత్తకోటకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వెళుతుండగా, మార్గమధ్యంలోని నాయునిబావి వద్ద, ఆవులు అడొచ్చి బైకు అదుపుతప్పడంతో పడి తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను పీటీఎం 108లో మదనపల్లి కు తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నట్లు తెలిపారు. మరో ఘటన హార్సిలీహిల్స్ లో కారు ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లి సమీపంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ కు కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా కే జి ఎఫ్ కు చెందిన పవన్(22) తన స్నేహితులతో కలిసి బుల్లెట్ వాహనంలో వచ్చాడు. హార్సిలి అందాలను తిలకించి తిరుగు ప్రయాణమై స్వగ్రామానికి వెళుతుండగా హాసిలి హిల్స్ కొండపైన కారు బైకులు ఢీకొని పవన్ తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని పిటీఎం 108 లో మదనపల్లికి తరలించి వైద్యం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు.

మద్యం దుకాణాలకు లైసెన్స్ హెూల్డర్ల ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు నియోజకవర్గం పీలేరు షాపులకు అన్నమయ్య జిల్లాకు సంబంధించి లైసెన్స్ హెూల్డర్లను ఎంపిక చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయచోటిలోని చిత్తూరు రోడ్లో ఉన్న లయ గార్డెన్స్, పుష్యమి గ్రూప్ ఆఫ్ ఫంక్షన్ హాల్లో లాటరీ ద్వారా ఎంపిక కార్యక్రమం జరిగింది.అందులో భాగంగా పీలేరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పరిధిలోని 11 మద్యం షాపులకు లాటరీ ద్వారా ఎంపిక చేయడమైనదని పీలేరు ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.సుబ్బారెడ్డి తెలిపారు .పీలేరు మండలం 6 మద్యం షాపులకు గాను సన్నపు రెడ్డి సుజాత రెండు షాపులకు, చిన్న రెడ్డప్ప, ఏ.అమర్నాథ్ రెడ్డి, కే.శ్రీనాథ్ రెడ్డి, నారే శశి భూషణ్ రెడ్డి లకు ఒక్కొక్క షాపుకు ఎంపిక చేయడమైనది. కలకడ మండలానికి సంబంధించి రెండు షాపులకు వంగిమల్ల శ్రీనివాసరెడ్డి కమ్మినేని వెంకటరమణ మరియు కంభం వారి పల్లి మండలం కు సంబంధించి పల్లేని మణి చంద్ర కు కేటాయించడం జరిగిందని సీఐ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆల్పా పీడనం ప్రభావం వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విపత్తు శాఖ తెలిపిందని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రజలు కూడా అత్యవసర సమయం తప్ప బయటకు రాకూడదని అలాగే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాష సూచించారు. అలాగే స్థానిక పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఆయా వార్డులలో పేరుకుపోయిన చెత్తాచెదారం డ్రైనేజీ మురికి కాలువలలో ఈ వర్షాల కారణంగా నిలిచిపోయిన నీటిని తొలగించడం తదితర సమస్యలపై దృష్టి సారించి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అధికారులకు సిబ్బందికి వెంటనే సమీక్షించి తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులువార్డుమెంబెర్స్ విక్టరీ వెంకటరమణ రెడ్డి, అభిద్,సాంబ శివ రెడ్డి,నాగభూషణ,పిక్క రమణ, కాలేషా, సచిన్ ఏ కాదర్, పరమేష్ లు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి విరాళం అందజేసిన మిట్స్ యాజమాన్యం

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్లు సమీపంలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ &సైన్స్ కళాశాల వారు విజయవాడ వరద బాధితుల కోసం కళాశాలలోని అధ్యాపకులు మరియు యాజమా న్యం కలిసి రూ.19 లక్షల రూపా యలను సీఎం సహాయనిధికి అందించినారు. కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి తాడేపల్లిలోని క్యాంపు ఆఫీస్‌లో మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మినిస్టర్ నారా లోకేష్‌కు చెక్కును అందజేశారు. కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు తమవంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం అందిచినట్లు కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి అన్నారు.

మద్యం దుకాణాలకు ముగిసిన లాటరీ ప్రక్రియ

- వివరాలను వెల్లడించి ఎక్సైజ్ సీఐ

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె పట్టణం, రూరల్లో మద్యం షాపులు దక్కించుకున్న వారి వివరాలను మదనపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భీమలింగ సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బనులో 10 షాపులకుగాను మొత్తం 235,రూరల్ 4కి మొత్తం 93మంది దరఖాస్తు చేశారన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ రాయచోటిలో లాటరీ తీయగా షాపు 63ను యుగంధర్,64 వెంకటాచలపతి,65 రామచంద్ర,66 రెడ్డిప్రసాద్,67 రాజారెడ్డి, 68-69ఇందిర,70 అనిల్ కుమార్,71యువ రాజేంద్ర,72 రాధచౌదరి,రూరల్ లో 73 రెడ్డి ప్రసాద్,74-76 కె.దామోదర్ దక్కించుకున్నట్లు సీఐ తెలిపారు.ప్రభుత్వం నిబంధనల మేరకు వీరికి మద్యం షాపులు నిర్వహించుకునే సర్వహక్కులు లభిస్తాయన్నారు.

భారీ బందోబస్తు మధ్య మండల సమావేశం

ఉత్కంఠకు తెర తీసిన మండల పరిషత్ కార్యాలయం

విశాలాంధ్ర-గుర్రంకొండ: ఎప్పుడు లేని విధంగా మండల పరిషత్ సర్వ సమావేశానికి పోలీసులు మొహరించడంతో ఏ నిమిషంలో ఏమి జరుగుతుందోనని అటు ప్రజాప్రతినిధులు ఇటు గ్రామ ప్రజలు అధికారులు ఉత్కంఠత నెలకొంది. వాల్మీకిపురం సిఐ , గుర్రంకొండ ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని కార్యాలయం దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం మండల పరిషత్ అధ్యక్షురాలు సీతమ్మ ఆధ్వర్యంలో సర్వసమ సమావేశాన్ని నిర్వహించారు. అజెండాలోని పలు అంశాలపై అధికారులు ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. సందర్భంగా మండలానికి కోటి 35 లక్షలు ఉపాధి హామీ మంజూరయ్యాయని అందులో డ్రైన్స్ మరియు సిసి రోడ్లను నిర్మిస్తామని సభా దృష్టికి ఏఈ లాలు స్వామి తెలిపారు. అలాగే కొత్తగ మంజూరైన బోర్లను నీటి సమస్య ఉన్నచోట వేస్తామని నీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఫ్రీ హోల్డ్ ఉన్న భూములను గుర్తించి 20 సంవత్సరాలలో ఒక రైతు ఆధీనంలో ఉంటే అలాంటివారికి గుర్తించి ప్రభుత్వానికి జాబితా అందజేస్తామని అలాంటి వారికి ప్రభుత్వం నియమ నిబంధనలను అనుసరించి స్వాధీన హక్కును కల్పిస్తుందన్నారు. అలాగే తుఫాన్ హెచ్చరికల అనుసారం ప్రతి ఒక్కరూ గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులు సభా దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సర్మీన్ ముక్తియార్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆఫీసులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - బద్వేలు : రాబోయే నాలుగు రోజులు పాటు భారీ వర్షాల దృష్ట్యా పట్టణ ప్రజల సౌకర్యార్థం బద్వేల్ మున్సిపాలిటీ ఆఫీసులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాల్లో చేరుకోగలరని పాత భవనాలు విరిగిపడే భవనంలో నివాసం ఉన్నట్లయితే ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. రోడ్లు బ్లాక్ అవడం వంటి సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ నెంబర్ 630 1956 870 ఫోన్ చేయాలన్నారు. కరెంటు తీగలు తెగిపోవడం సమస్యలు జరిగితే కంట్రోల్ రూమ్ తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బంది అందరు కూడా అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి తెలిపారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే ఆది, టీడీపి నేత భూపేష్

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ ఇంచార్జి భూపేష్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మైలవరంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధుల ద్వారా 90 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్‌ను ప్రారంభించారు. అనంతరం సుమారు 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. దొమ్మరా నంద్యాల గ్రామంలో కూడా సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భం ఎమ్మెల్యే ఆది, భూపేష్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. త్వరలోనే డియస్సి నోటిఫికేషన్ కూడా విడుదల చేస్తారని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డియస్సి కీ సంబంధించిన ఎస్సి, ఎస్టీ యువతకు ప్రభుత్వం ఉచితంగా కోచింగ్ ఇస్తున్నారని అందరు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, టీడీపి రాష్ట్ర నాయకులు సూర్యాపేద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, శేఖర్ యాదవ్, గురప్ప, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు చరిత బిల్డర్స్ అధినేత చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి, బాషా, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, అల్లం రాజు గంగాధర్, మల్లెల రవీంద్ర రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

ఆడబిడ్డలను రక్షించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు నందు సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైజరి కమిటి మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ మరియు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా శాంతికళ మాట్లాడుతూ ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంను పూర్తి స్థాయిలో అమలు చెయ్యాలని, ఆడబిడ్డను రక్షించాలంటే లింగ నిర్ధారణ జరగకుండా చెయ్యాలని, అలాగే గర్భస్రావాలు జరగకుండా చూడాలని, ఎవరైనా స్కానింగ్ సెంటర్ వారు లింగనిర్ధారణ చెప్పినట్లు తెలిస్తే కమిటీ దృష్టికి తీసుకు రావాలని, తర్వాత చట్టపరంగా వారిపై చర్యలు తీసుకొంటామ న్నారు. తల్లి దండ్రులందరు ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా సమానంగా చూసుకొని మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డా.ఆనంద్ బాబు, డా శివప్రసాద్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు శ్రీదేవి, దేవదాసు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పై సామాజిక తనిఖీ గ్రామసభ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం బద్వేల్ అర్బన్ రైతు సేవా కేంద్రం లో ఖరీఫ్ ,2024 సీజన్ కు సంబంధించి ఈ పంట నమోదు పై సామాజిక తనిఖీ నిమిత్తం గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రక్రియ 15,16 తేదీలలో కూడా నిర్వచిస్తారు. గ్రామ సభలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తారు. అలాగే తిప్పన పల్లి,వీర పల్లి రైతు సేవా కేంద్రంలో కూడా సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. ఈ పంట నమోదు రైతుల జాబితా రైతు సేవా కేంద్రంలో ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మన్నెం శిద్దారెడ్డి, బిందు రాణి, వెంకటేశ్వర్లు, కోడూరు సందీప్ కుమార్ రైతులు, తిప్పనపల్లి సర్పంచ్ పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు వద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని సింగపూర్ టౌన్ షిప్‌లో సెల్ టవర్ అనుమతులు వద్దంటూ సింగపూర్ టౌన్షిప్ వాసులు చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గురప్ప, చంద్ర ఓబుల్ రెడ్డి, రవి కుమారు లు తెలిపారు. ఈ మేరకు కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగపూర్ టౌన్ షిప్‌లో రాఘవ రెడ్డి అనే వ్యక్తి ఓనర్ కాకపోయినా అసోసియేషన్ ఏర్పాటుచేసి టవర్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని లీజుకు ఇచ్చారని తెలిపారు. కార్పొరేషన్ వారి ఆధీనంలో ఉన్నప్పటికీ స్థలాన్ని ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఒక ప్రైవేటు సంస్థ ఎలా ధారాదత్తం చేస్తారని అన్నారు. తమ పరిధిలో అన్ని సెల్ ఫోన్ నెట్వర్కు పనిచేస్తున్నాయి సెల్ టవర్ మాకు అవసరంలేదు అయినప్పటికీ రాఘవరెడ్డి అనే వ్యక్తి ప్రైవేట్ సంస్థకు లీజ్‌కి ఇవ్వడం బాధాకరం. ఈ సమస్యపై అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని తెలిపారు మా స్థలాన్ని కాపాడాలని వారు కోరారు. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రీన్ జోన్ గా ఉండేందుకు ఆ ప్రదేశంలో మొక్కలు కూడా నాటామని అన్నారు. మా ప్రాంతంలో టవర్ పర్మిషన్ ఇవ్వ వద్దంటూ అధికారులను కోరుతున్నామని తెలిపారు.

ఆర్‌సిపి లింగమూరికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ప్రస్తుత, భావితరాల ప్రజా ప్రతినిధులకు నీవు ఎంతో ఆదర్శమని కడప శాసన సభ్యురాలు మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తిని వారి కుటుంబానికి వెళ్లి వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లింగమూర్తి రాజకీయ నాయకులలో వారిదైన వ్యక్తి అని, వారి జీవితకాలమంతా ప్రజా సేవకే పరిమితమయ్యారని, ప్రజల కోసం తను నమ్మిన పార్టీ కోసం తన యావత్ ఆస్తిని, తన శక్తి సామర్థ్యాలను ధారపోశారని భవిష్యత్తు తరాల వారికి నీవు ఎంతో ఆదర్శమని వారు అభివర్ణించారు. నీలాంటి వారికి టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, నీకు ఏ రకమైన అవసరం వచ్చిన నీ కూతురు మాధవి రెడ్డి ఉందన్న విషయం మర్చిపోవద్దని వారు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, నగర కార్యదర్శి మక్బూల్ బాషా, టీఎన్ఎస్ఎఫ్ తిరుమలేష్, నగర కార్యవర్గ సభ్యులు చాపల సుబ్బరాయుడు, మడగలం ప్రసాద్, తస్లీమ్, లక్ష్మీదేవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లెపండగ

రోడ్లు,కాలువల పనులకు భూమిపూజ చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 'పల్లెపండగ' కార్యక్రమం సాగుతోందని రాష్ట్ర యువజన ,క్రీడా, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం 'పల్లెపండగ-పంచాయతీ వారోత్స వాలు' కార్యక్రమంలో భాగంగా గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన అరవీడు,గోరాన్ చెరువు,గాలివీడు, పూలుకుంట గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.అనంతరం వారు మాట్లాడు తూ గత ప్రభుత్వంలో ఐదేళ్ళుగా గ్రామీణ ప్రాంతాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ రోడ్లు అధ్వాన్నంగా తయారవ్వడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారన్నారు.కనీసం కాలువల సౌకర్యం కూడా మెరుగుపడక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీల్లో మౌళిక సదుపాయాల మెరుగుపై దృష్టి సారించిందన్నారు.అందులో భాగంగా ఇటీవల నిర్వహించిన గ్రామ సభల ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించి తొలుత సీసీ రోడ్లు,డ్రైనేజీ అభివృద్ధి పనులకు గాను పల్లెపండగ వారోత్సవాల ద్వారా ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు.ప్రస్తుతం ప్రారంభించిన పనులన్నీ సంక్రాంతి పండుగ లోపు పూర్తి చెయ్యాలని ప్రభుత్వం భావిస్తోందని స్పష్టం చేశారు.అంతేగాక గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాల్లో ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించటం,గ్రామీణ ఉపాధి హామీ ద్వారా పని కోరిన 15 రోజులలో పని పొందే హక్కు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతన రేటు రూ.300 ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇంకా గ్రామాల్లో వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. వీటితో తాగునీరు,మురికికాలువలు, వీధి దీపాలతో పాటు గ్రామస్థులకు అవసరమైన చోట రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు.పల్లెపండగ కార్యక్రమంలో చేపట్టే పనులకు సంబంధించి,పల్లెల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపీడీవోలు,గ్రామ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రగతిని నివేదించాలన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండల అధికారులు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పల్లె పండుగను ప్రారంభించిన పార్థ

విశాలాంధ్ర - వేముల : వేముల మండలం వేల్పుల పంచాయితీ కేకే కొట్టాల గ్రామంలో పల్లె పండుగను తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 23 న నిర్వహించిన గ్రామ సభల్లో తీసుకున్న తీర్మానాలకు అనుగుణంగా అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ, పంచాయితీ వార్షికోత్సవాలు నిర్వహిస్తునారు అని అందులో భాగంగా పంచాయితిరాజ్ అధ్వర్యంలో పంచాయితిరాజ్ శాఖ చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు చుట్టండం జరిగింది అని యన తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు వెలుగు ఎపియం ఆంజనేయులు, వేల్పుల సెక్రెటరీ సులోచన, ఉపాధి హామీ ఈసీ మధుసూదన్ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యసేవలకు అంకితం కావాలి

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారు లోని ప్రభుత్వ వైద్య కలశాల కాన్ఫరెన్స్ హాల్ నందు మొదటి సంవత్సరం వైద్య విద్యార్తులకు ఆహ్వానం పలికారు. మొదటి సంవత్సరం వైద్య విద్య ప్రారంభమైన వైద్య సేవలకు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ సురేఖ , వైస్ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్ రెడ్డి, విద్యార్థులకు ఆహ్వానం పలికారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్న ఈ సమావేశంలో దీప ప్రజ్వలన అనంతరం ప్రిన్సిపల్ ి మాట్లాడుతూ వైద్య సేవకు అంకితం కావాలంటే అకుంఠిత దీక్ష , పట్టుదల, సేవా భావం కలిగి ఉండాలి అన్నారు. ప్రతి దినం అధ్యాపకుల సూచ నలతో విద్యను నేర్చుకోవాలన్నారు. మనసు ప్రశాంతంగా ఉంచుకోవా లంటే వ్యాయామం తప్పనిసరి. అందుకు విశాలమైన కాలేజీ గ్రౌండ్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. మానవ సేవ మాధవ సేవ కాబట్టి ప్రతిరోగికి వైద్య సహాయాన్ని శ్రద్ధగా చేయాలన్నారు. విద్యార్థులను ఇక్కడ వదిలేసి వెళ్లిన ట్లు కాకుండా మంచి నడవడికతో భవిష్యత్తును దిద్దుకొనే లాగా తల్లిదండ్రులు అనుక్షణం వారిని కనిపెట్టుకోవాలి అని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్,అనస్తిసియా విభగఅధిపతి డాక్టర్ సునీల్, డాక్టర్ లక్ష్మీ నరసమ్మ, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పంచాయితీలకు మహర్దశ

విశాలాంధ్ర-వేంపల్లి: ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహర్దశ పట్టనున్నట్లు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలను గాలికి వదిలేసి వాటి అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు 988.77 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి 20వ తారీకు వరకు సాగే పల్లె పండుగ పేరుతో గ్రామీణ పంచాయతీలలో ఉన్న అభివృద్ధి పనులకు ఈ నిధులతో శంకుస్థాపన చేస్తారని అన్నారు. రాష్ట్రంలో 3000 కిలోమీటర్ల సిమెంటు రోడ్ల నిర్మాణం, 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం,8 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని, 25 వేల గోకులాలు పదివేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచులు నిర్మిస్తారని తెలిపారు.గ్రామ రాజ్యంతోనే రామ రాజ్యం నిర్మాణం అవుతుందని చెప్పిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని చెప్పారు

50శాతం ఈవీఎం ప్యాడ్‌లు లెక్కించాలి

ఈవీఎంల ద్వారా ఎన్నికలు జరిగితే పోటీ చేయను: వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : రాజకీయ విశ్లేషకులు, మేధావులు ప్రజల అభీష్టం మేరకు 2024లో జరిగిన ఎన్నికలకు సంబంధించి ఈవీఎం ప్యాడ్‌లు 50శాతం తిరిగి లెక్కించాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కోరారు. సోమవారం వైఎంఆర్ కాలనీ లోని పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోను రాష్ట్రం లోను పాలించేపాలకులను పౌరులు ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అయితే పాలకులను ఈవీఎం మిషన్లే శాసనం చేసినట్లు గడిచిన ఎన్నికలు నిదర్శనమన్నారు. రాజకీయ విశ్లేషకులు మేధావులు ప్రజలు ఈవీఎంలపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడం వలనే ఈవీఎంలపై ఎన్నికల సంఘం నోరు విప్పడం లేదన్నారు. 2024 ఎన్నికల లో ఆంధ్రప్రదేశ్ లోనూ హర్యానాలో జరిగిన ఎన్నికలు అప్రజాస్వామి కమని అన్నారు. ఈవీఎం ప్యాడ్‌లో ట్యాంప రింగ్ జరిగి ఉంటుందన్న అనుమానాలకు నివృత్తి కావాల్సి ఉందన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తు లకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గడిచిన ఎన్నికలలో ఈవీఎంల వెనుక ప్రజల నిర్ణయం ప్రజాస్వామ్యం ఓడిం దన్నారు. రాబోవు ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరిగితే తప్ప ఈవీఎంల ద్వారా ఎన్నికలు జరిగితే పోటీ చేయనని రాచమల్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లక్ష్మీదేవి, పోరెడ్డి నరసింహారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, వార్సల భాస్కర్‌రెడ్డి, గరిసపాటి లక్ష్మీదేవి, గుర్రం లావణ్య, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పల్లె పండుగ వారోత్స వాలలో భాగంగా చిన్నమాసు పల్లె జాతీయ రహదారి నుండి రామనపల్లె వరకు రోడ్డు వేసేందుకు మోడాల వద్ద భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ గ్రాంట్ కింద రోడ్లు, అవసరమైన చోట డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు 80 లక్షల రూపాయలతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారని పనులను ఆపకుండా రోడ్డును పూర్తి చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాను సారం గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఈ వారోత్సవా లలో గ్రామాలలో ఎక్కడెక్కడ ఏ ఏ పనులు అవసరం ఉన్నాయో వాటిని అధికారులు గుర్తించాలని, గుర్తించిన ఆ పనులను చేపట్టేందుకు వీలవుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, రాష్ట్ర రైతు నాయకులు మల్లికార్జున రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, ఆకుల ప్రసాద్ బాబు, శ్రీలక్ష్మి, ఆకుల చలపతి, వేణుగోపాల్ రెడ్డి, వేల్పుల సుబ్రమ్మణ్యం, మణికంఠ, గుర్రప్ప, కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ ధ్వజ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని నీలకంపేటలో మూడు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ రామాంజనేయ స్వామి పురాతన ఆలయం ఇటీవల గ్రామస్తుల సమిష్టి కృషి వల్ల యువ నాయకుడు కాంట్రాక్టర్ రామ సుబ్బారెడ్డి చొరవతో ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఈ ఆలయంలో పంచలోహ హనుమ ఉత్సవమూర్తి ధ్వజ శిఖర ప్రతిష్ట ఈ నెల 16న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం నుండి పూజా ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం శ్రీరామ దూత అభయ ఆంజనేయ స్వామి మూల ఉష్ణ మూర్తులకు అభిషేకాలు హోమాలు మంగళహారతి తీర్థ ప్రసాదాలు నిర్వహించడం జరుగుతుంది బుధవారం ఉదయం శాంతి పూజ శిఖర యంత్ర ప్రతిష్ట నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఒకేషనల్ పరీక్షలు వాయిదా

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలో ఈ నెల 15వ తేదీ నుంచి జరగాల్సిన డిగ్రీ ఒకేషనల్ కోర్సులకు సంబంధించిన పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి తెలిపారు. బంగాళాఖాతం లో ఏర్పడిన తీవ్ర తుఫాను ప్రభావం అన్నమయ్య, వైయస్సార్ జిల్లాలపై ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో విశ్వ విద్యాలయ బాధ్య ఉపకులపతి ఆచార్య కె .కృష్ణారెడ్డి నిర్ణయం మేరకు పరీక్షల ను వాయిదా వేస్తున్నట్టు పేర్కొన్నారు.

వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



విశాలాంధ్ర - బద్వేలు : ఆయా గ్రామ వీఆర్వోలు ప్రజలకు అన్నివేళలా అందు బాటులో ఉంటూ ఉత్తమ సేవలు అం దించాలని తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. త్వరలో రేషన్ షాపులను భయపలికేషన్ చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా 20 సంవత్సరాల కు ముందు ఉన్న డీకేటి పొలాలకు సంబంధించిన పట్టాల విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్న సందర్భంగా ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య లు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ విషయం పైన మండల సిబ్బంది అప్రమత్తంగా ఉండా లని కూడా ఆదేశాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ వీఆర్వో లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.